www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified



గౌరవ సంపాదకులు
ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు
ఉపకులపతి (FAC)

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వుల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్



సంపుటి : 3 | సంచిక : 15 | 09-01-2023 | పుటలు : 4


## నన్నయ వీసీగా ఆచార్య ప్రసాదరాజు బాధ్యతలు

**09.01.22 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫుల్ అడిషనల్ చార్జ్ వీసీ గా జె.ఎన్.టి.యు.కె ఉపకులపతి ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజు నియమితులయ్యారు . దీనిలో భాగంగా సోమవారం నన్నయ విశ్వవిద్యాలయంలో ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజు వీసీ ( ఎఫ్.ఎ.సి ) గా బాధ్యతలను స్వీకరించారు . వీసీ ప్రసాదరాజు శ్రీమతి అరుణ దంపతులకు ఎన్.సి.సి విద్యార్థుల గార్డ్ ఆఫ్ ఆనర్ మరియు పూరోహితుల పూర్ణకుంభాలతో ఘనంగా స్వాగతం పలికారు . వీసీ కార్యాలయంలో వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాదరాజుకు నన్నయ విశ్వవిద్యాలయ అధికారులు , అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది మరియు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు , మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసారు . విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని భవనాలను వీసీ పరిశీలించారు. అనంతరం విశ్వ విద్యాలయ అధికారులతో మాట్లాడుతూ సమష్టిగా పని చేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రాజమహేంద్రవరం, కాకినాడ , తాడేపల్లిగూడెం ప్రాంగణాల అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది . కళాశాల యాజమాన్యాల ప్రతినిధులు మరియు జె.ఎన్.టి.యు.కె. అధికారులు పాల్గొన్నారు



## వీసీ ప్రసాదరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఆచార్య జగన్నాథరావు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫుల్ అడిషనల్ చార్జ్ వీసీగా నియమితులైన జె.ఎన్.టి.యు.కె ఉపకులపతి ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజును ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో తాను చేసిన అభివృద్ధిని, సాధించిన ప్రగతిని ప్రసాదరాజుకు వివరించారు. ప్రసాదరాజు ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అలాగే ఆచార్య జగన్నాథరావు పదవీ కాలంలో నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి సాధించిందని, విశ్వవిద్యాలయానికి అవసరమైన గుర్తింపులను సాధించారని వీసీ ప్రసాదరాజు అభినందించారు. పరస్పరం శుభాకాంక్షలను తెలియజేసుకొని విశ్వవిద్యాలయ అభివృద్ధిపై చర్చించారు.


## ఘనంగా వీసీ జగన్నాథరావు పదవీ విరమణ సభ

### సమర్ధవంతమైన పరిపాలనందించారంటూ ప్రశంసలు


**07.01.22 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు మూడేళ్ళ పదవీ కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం వీడ్కోలు సభను నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన వీడ్కోలు సభలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడారు. ఉమ్మడి గోదావరి జిల్లాల విద్యాకేంద్రంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలు ఎంతో సహకరించాయని తెలిపారు. కోవిడ్ సంక్షోభంలో కూడా వెబినార్లు నిర్వహించి విజ్ఞానాన్ని అందించామన్నారు. తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్లు నిర్వహించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతమయ్యాయని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాలలకు కావల్సిన ఎ.ఐ.సి.టి.ఇ., ఐ.ఎస్.ఓ గుర్తింపులను తీసుకువచ్చామని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలోనే తొలిసారిగా నాక్ గుర్తింపుకు ప్రయత్నించి బిప్లస్ గ్రేడ్‌ను సాధించామన్నారు.అధ్యాపకులు పబ్లికేషన్స్ పై మరింత దృష్టిని సారించాలని చెప్పారు. టీచింగ్, రిసెర్చ్ వంటి రెండు ప్రక్రియలను అధ్యాపకులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రోజెక్టుల ద్వారా సంస్థ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని తెలియజేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో తొలిసారిగా నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంక్యూబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసామని చెప్పారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాలను, విద్యార్థులకు ప్రయోజనార్థమైన ప్రోగ్రామ్స్‌ను నిర్వహించామని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎంతో భవిష్యత్ ఉందని, సమష్టిగా కృషి చేస్తే విశ్వవిద్యాలయం త్వరలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటుందని ఆకాంక్షించారు. తరువాత రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని కుటుంబంగా పోల్చుతూ తండ్రి స్థానంలో ఉండి సమర్థవంతమైన పరిపాలనను అందించారని తెలియజేసారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో వీసీ నాయకత్వంలో పని చేయడానికి అవకాశం కల్పించిన వీసీ జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వీసీ జగన్నాథరావు నాయకత్వంలో మూడేళ్ళ కాలంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో జరిగిన అభివృద్ధిని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రశంసిస్తూ శుభాకాంక్షలను తెలియజేసారు. డీన్స్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అసోసియేషన్ నాయకులు, అలుమ్ని అసోసియేషన్ నాయకులు వీసీ జగన్నాథరావు నాయకత్వాన్ని, విప్లవాత్మక కార్యక్రమాలను ప్రశంసిస్తూ పుష్పగుచ్చాలతో, పూలదండలతో, జ్ఞాపికలను సమర్పిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అనుబంధ కళాశాలల నాయకులు, అలుమ్ని అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



వీసీ జగన్నాథరావును సన్మానించి అభినందిస్తున్న దృశ్యం



## సంపాదకీయం



# సంక్రాంతి

క్రాంతి అంటే ప్రవేశం. అడుగుపెట్టటమని అర్థం. క్రాంతితో కూడుకున్నదే సంక్రాంతి. సూర్యుని మకర రాశి ప్రవేశమే సంక్రమణం.ఒక రాశి నుంచి మరొక రాశి లోనికి సూర్యుడు ప్రవేశించటమే సంక్రమణం! సమ్యక్ క్రాంతి... సంక్రాంతి!!

మంచుతో తడిసిన బంతిపూలు, చల్లగాలులు. పంట చేతికొచ్చే కాలం. ఇల్లు, నీళ్లు, పొలం ఇవే అన్నదాత సౌభాగ్యం. పొలాలు సజల స్పర్శతో పచ్చదనమెక్కి పంటలు పండుతాయి. ఈ కాలంలో రైతు ముఖం ధాన్యకాంతితో మెరిసిపోతుంది.ధనుర్మాస సంగీతంతో.. హరిదాసులు, గంగిరెద్దులు, కొమ్మ దాసులు, భోగిమంటలు, పిడకల దండలు, కొత్త బట్టలు, పిండి వంటలు... ముంగిట్లో ముగ్గులు, ఇంట్లో మమతల ఇంద్రధనువు.. ఇదే పల్లె పండుగ. ముగ్గుల పండుగ. ముదితల పండుగ. రైతుల పండుగ.

పిల్లలకు సెలవుల సంబరం, అంబరాన ఎగిరే పతంగం.కోళ్ల పందాలు, ప్రభల అందాలు, కోలాటాలు... సంక్రాంతి అంటే మన ఊరి జ్ఞాపకాలు, అనుభూతులు! ఉద్యోగ వ్యాపారాల రీత్యా ఎక్కడున్నా ప్రతి మనిషికి ఓ సొంతూరు ఉంటుంది. ఎక్కువ మందికి అది పల్లెటూరే అయి ఉంటుంది. తప్పటడుగులతో దాటిన ఇంటిగడప,బాల్యంలో బోర్లా పడ్డప్పటి మట్టి వాకిలి, అక్షరాలు దిద్దిన బడి, దణ్ణం పెట్టుకున్న గుడి, స్నానాలు చేసిన చెరువు, ముంజకాయ బండితో తిరిగిన పొలంగట్లు, రంగులేసిన ఎద్దులబళ్ళు, వంటింట్లో అరిసెలు, జంతికలు, సున్నుండలు... ముంగిట్లో భోగి మంటలు, ఇంట్లో పిండి వంటలు.. ఇదీ సంక్రాంతి సంబరం! పాతదనం పోయి కొత్తదనానికి స్వాగతం పలుకుతాం. ప్రకృతిలో ఒక నూతన ఉత్తేజం కనిపిస్తుంది.

ఒకనాటి పండుగలోని విశేషాలు ఇప్పుడు లేకపోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పద్ధతులు వచ్చినప్పుడు కొన్ని పాతవి అంతరిస్తాయి. అంతరించిన అంశాల గురించి చింతించనవసరం లేదు.వాటికి సంబంధించిన తీపి గుర్తులు మరొకచోట మరో విధంగా భద్రంగానే ఉంటాయి. మేధస్సు విజృంభించి మనిషి భూగోళాన్ని దాటి విస్తరించినప్పుడు ప్రకృతికి దూరంగా జరిగి కొన్ని అందాలకు శాస్త్రీయ సమాధానాలు చెబుతాడు. అయితే మనిషి ఎప్పుడూ గతంలోకి తొంగి చూస్తూనే ఉంటాడు. ఒకనాటి జ్ఞాపకాలని, శిథిలమైన సంస్కృతి ఆనవాళ్లను తవ్వితీసి పునర్నిర్మించాలని భావిస్తూనే ఉంటాడు.

కావున ప్రకృతిలోని ప్రతి అందాన్ని ఆస్వాదించే మానసిక స్థితే పండుగల్లోని పరమార్థం! అసలు ప్రశాంతమైన మనసుతో ఉండగలిగితే మనిషికి ప్రతిరోజూ పండుగే! ఉదాత్తమైన ఆలోచనల్ని సంక్రాంతికి మన జీవితాల్లోకి ఒంపుకుందాం! నింపుకుందాం!!



భోగి,
సంక్రాంతి,
కనుమ
పర్వదిన
శుభాకాంక్షలు!!
- నన్నయవాణి

# నన్నయలో ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభించిన వీసీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇన్ఫోలోబ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఇంక్యూబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ నూతన జాతీయ విద్యావిధానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఇండస్ట్రీయల్ కొలాబిరేషన్ కు అధిక ప్రాధాన్యాన్నిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. తరువాత విశ్వవిద్యాలయంలోని 120 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 16 మంది విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కొరకు అపాయింట్మెంట్లను అందజేస్తారు. క్లవ్డ్ బేసిడ్ సాఫ్ట్ వేర్స్, లైవ్ ప్రోజెక్టులు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి గోదావరి జిల్లాలకు తలమానికంగా సెంటర్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇన్ఫోలోబ్ సొల్యూషన్స్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని దానికి సంబంధించిన పత్రాలను అధికారులు మార్చుకున్నారు. ఈ




సందర్భంగా ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యేంద్ర పసలపూడి, కళాశాల అసోసియేషన్ నాయకులు మహ్మద్ హబీబ్ బాషా లను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# టిష్యూ కల్చర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన విసి

ఆదికవి నన్నయ యూనివర్శిటీ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు యూనివర్శిటీ క్యాంపస్‌లో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ డిజిటల్ లైబ్రరీలోని 25 కంప్యూటర్ సిస్టమ్స్, ఇంటర్ నెట్ సదుపాయంతో జాతీయ, అంతర్జాతీయ, జర్నల్స్, బుక్స్ ఆన్లైన్ పరిశోధకులకు, విద్యార్థులకు, ఫ్యాకల్టీ కి అందుబాటులో ఉంటాయన్నారు. తరువాత బోటని విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రొఫెసర్ పి.మహేశ్వరి టిష్యూ కల్చర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. టిష్యూ కల్చర్‌లో ఆధునిక పద్ధతులను ఉపయోగించి పరిశోధనలు జరపాలని అన్నారు. విద్యార్థులు వారు ఎంచుకున్న స్పెషలైజేషన్లో ఎక్కువ విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలియజేశారు. బోటనీ విభాగ కోర్సు కోఆర్డినేటర్ డా.కె.శామ్యూల్ కుమార్ మరియు




అధ్యాపకులు వీసీని అభినందించారు. అనంతరం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ విద్యార్థులు రూపొందించిన ఆక్వాపోనిక్స్ , అజొల్లా కల్చర్ ( గ్రీన్ టెక్నాలజీ ) మరియు వివిధ రకాల చేపల పెంపకానికి సంబంధించిన విభాగాలను వీసీ సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. యూనిట్ అభివృద్ధికి సహకరించిన వీసీ జగన్నాథరావుకు ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఆక్వాపోనిక్స్ ద్వారా పండించిన ఆకు కూరగాయలని అధ్యాపకులకు అందించారు. ఈ కార్యక్రమాలలో ఓ.ఎస్.డి ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రమణేశ్వరి, డా. పెర్మిస్, డా.కె.వి.స్వామి, డా.ఎ. మట్టారెడ్డి, డా.పి. విజయ నిర్మల, డా.డి కళ్యాణి, లైబ్రరీ ఫ్యాకల్టీ అసోసియేట్ డా. సతీష్ కుమర్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలేకి నివాళులర్పించిన వీసీ

భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నివాళులర్పించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా సంఘ సంస్కరణకు పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కు నాంది పలికి ప్రతికూల వాతావరణంలో స్త్రీల హక్కుల కోసం పోరాటం చేసిన సావిత్రిబాయిపూలే ఆశయాలు ప్రసంశనీయమన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కులవ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వీసీ

సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని నివాళులర్పించారు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసారని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డా.ఎన్.ఉదయభాస్కర్, డా.కె.నూకరత్నం, డా.పి.వెంకటేశ్వరరావు, డా.కె.వి.స్వామి, డా.పి.విజయనిర్మల, డా.పి.ఉమమహేశ్వరి, డా.ఎం.గోపాలకృష్ణ, డా.కె. రాజరాజేశ్వరిదేవి, సిఈ ఎస్.లింగారెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**వీసీకి శుభాకాంక్షలు తెలియజేసిన గూడెం విద్యార్థులు**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం బీఫార్మసీ విద్యార్థులు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసారు. మంగళవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో వీసీ జగన్నాథరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కోర్స్ కోఆర్డినేటర్ గా ప్రొసిడింగ్ అందజేస్తున్న వీసీ

## డిప్లమా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సు కోఆర్డినేటర్‌గా శ్రీరాజరాజేశ్వరిదేవి

**06.01.22 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో పార్ట్ టైమ్ డిప్లామా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సును ప్రారంభిస్తున్నామని, ఈ కోర్సుకు కోఆర్డినేటర్ గా డా. కె. శ్రీరాజరాజేశ్వరిదేవిని నియమిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం కూచిపూడి డాన్స్ కోర్సు కోఆర్డినేటర్ గా ఆమెకు ప్రొసిడింగ్ అందజేసి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ లో ప్రదర్శన కళల విభాగం, నన్నయభారతి, నన్నయ అధ్యయన కేంద్రాల ద్వారా పార్ట్ టైమ్ డిప్లామా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సును ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరం కాలపరిమితితో నడుపబడే ఈ పార్ట్ టైమ్ డిప్లమాకోర్సులో చేరేందుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలు మాత్రమే అర్హులన్నారు. కోర్సు కోఅర్డినేటర్ గా డా.కె.శ్రీరాజరాజేశ్వరిదేవిని నియమించామని తెలిపారు. సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో కళలకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తూ విశ్వవిద్యాలయం పలు కార్యక్రమాలను చేపట్టిందని గుర్తు చేసారు. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయం నడుపుతున్న పార్ట్ టైమ్ డిప్లామా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సును ప్రాంగణ విద్యార్థులు, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు మరిన్ని వివరాలకు 9912662500, aknudancediploma@gmail.comను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డాన్స్ కోర్సు కోఆర్డినేటర్ డా.కె.రాజరాజేశ్వరిదేవి, లీగల్ ఆఫీసర్ ఎన్.నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

## నన్నయలో జియోఫిజికల్ స్టూడెంట్ చాప్టర్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ జియోసైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో స్టూడెంట్ చాప్టర్ ఆఫ్ ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సెమినార్ హాల్లో నిర్వహించిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ స్టూడెంట్ చాప్టర్స్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాజెక్టులు, ఇంటర్న్ షిప్ లు, గెస్ట్ లెక్చర్స్ ద్వారా విజ్ఞానాన్ని అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జియోసైన్సెస్ లోని ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ప్రమాణాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. ప్రతీ ఏటా జరిగే జాతీయ సదస్సులలో హాజరయ్యేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు స్టూడెంట్ చాప్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తరువాత డా.వి.ఎం.తివారి సి.ఎస్.ఆర్.ఐ–ఎన్.జి.ఆర్.ఐ. మాజీ డైరెక్టర్ మరియు ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్, భూ భౌతిక విజ్ఞాన శాస్త్ర చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ బి.పి.కె పాత్రో లు మాట్లాడుతూ స్టూడెంట్స్ చాప్టర్స్ ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ జియో సైన్స్ విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయి అన్నారు. అనంతరం వీసీ జగన్నాథరావును సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య కె. రమణేశ్వరి, జియోసెన్సెస్ విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాసరావు, చాప్టర్ లోకల్ కోఆర్డినేటర్ డా. కె. వి. స్వామి, డా.బి.అభయరామ్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నన్నయలో మూడు రోజుల జాతీయ సదస్సు

**06.01.22 (మీడియాసెల్)**


జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో "ప్రాచీన తెలుగు సాహిత్యం: చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలు" అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును ఫిబ్రవరి 2,3,4 తేదీలలో నిర్వహిస్తారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ జగన్నాథరావు ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూర్, విద్యామంత్రిత్వశాఖ ఉన్నత విద్యాశాఖ భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ సదస్సును నిర్వ హిస్తున్నారని తెలియజేసారు. సదస్సు సంచాలకులుగా ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య సి.వి.శివరామకృష్ణ, సదస్సు కన్వీనర్‌గా డా.టి. సత్యనారాయణ వ్యవహరిస్తున్నారని అన్నారు. విశ్వవిద్యాలయంలో జరిగే మూడు రోజుల జాతీయ సదస్సులో "ప్రాచీన తెలుగు సాహిత్యం: చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలు" అనే అంశంతో పాటు సూచించిన మరి కొన్ని అంశాలపై పరిశోధనాత్మక వ్యాసాలను పంపించ వలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డా.టి.సత్య నారాయణ, తెలుగుశాఖ కోర్సు కోఆర్డినేటర్ డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్, డా.టి.వాసు, లీగల్ ఆఫీసర్ ఎన్. నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత!

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నన్నయవాణి పేరుతో సమాచార సంచికను స్థాపించిన ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు. అతి తక్కువ ఖర్చుతో ప్రతి వారం 'నన్నయవాణి' విశ్వవిద్యాలయ సమాచారాన్ని ఆన్లైన్ లో విద్యా లోకానికి చేరవేస్తుంది. నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సమాచారాన్ని వెబ్సైట్లో నిక్షిప్తం చేస్తూ డేటాబేస్ మాదిరిగా భావితరాలకు అందిస్తుంది. నన్నయవాణి ని మాదిరిగా చేసుకొని అనేక విశ్వవిద్యాలయాలు ఇన్ హౌస్ జర్నల్స్ ప్రారంభించాయి. వినూత్న ఆలోచనతో యూనివర్సిటీ న్యూస్ లెటర్ 'నన్నయవాణి' ని స్థాపించిన జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు!!

– నన్నయవాణి

## నన్నయ విజ్ఞాన భారతి జర్నల్‌ను ప్రారంభించిన వీసీ

**07.01.22 (మీడియాసెల్)**


నన్నయ విజ్ఞాన భారతిని ప్రారంభిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రచురణలో "నన్నయ విజ్ఞాన భారతి" సైన్స్ అండ్ టెక్నాలజీ జర్నల్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు శనివారం ప్రారంభించారు. యూనివర్సిటీ ఈసీ హాలులో జరిగిన సమావేశంలో జర్నల్ ఎడిటర్ ఇన్ చీఫ్, వీసీ జగన్నాథరావు నన్నయ విజ్ఞాన భారతి జర్నల్ ను ప్రారంభించి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన జర్నల్ గా "నన్నయ విజ్ఞాన భారతి"ని తీసుకువస్తున్నామని అన్నారు. తొలి సంచికను విడుదల చేసామని దీనిలో ప్రధానంగా ఎనిమిది సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన జర్నల్స్ ఉన్నాయని చెప్పారు. నెట్ వర్క్, సైబర్ సెక్యూరిటీ, పైథాన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అనేక అప్ డేటేడ్ అంశాలపై పేపర్ లను ప్రచురించడం జరిగిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన మరిన్ని నూతన ప్రచురణలు నన్నయ విజ్ఞాన భారతి ద్వారా సమాజానికి అందాలని వీసీ ఆకాంక్షించారు. నన్నయ విజ్ఞాన భారతి జర్నల్ లో ఆచార్య ఎం.జగన్నాథరావు, ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.ఎం.కమలకుమారి, డా.కె.వెంకటాచార్య స్వామి, డా.బి.జగన్మోహనరెడ్డి, డా.పి.విజయనిర్మల ఎడిటోరియల్ బోర్డ్ సభ్యులుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


: వీసీ ప్రసాదరాజుకు శుభాకాంక్షలు తెలిపిన జగన్నాథరావు

## నన్నయ వీసీని కలిసిన ఏఎస్పీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఏఎస్పీ పి.సోమశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీసీ కార్యాలయంలో వీసీ జగన్నాథరావును కలిసిన పి.సోమశేఖర్ విశ్వవిద్యాలయంలో యాంటీ ఆల్కహాలిజంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ లు అనుశ్రీ, అప్పారావు పాల్గొన్నారు.



## నన్నయ వెబ్ మాస్టర్‌గా డి.దాసు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ వెబ్ మాస్టర్‌గా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్టమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డి.దాసు ను నియమిస్తూ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉత్తర్వులు జారీ చేసారు. దీనికి సంబంధించిన ప్రొసిడింగ్స్ ను దాసు కు అందజేసి అభినందించారు.

## 'సూక్ష్మ రుణాలు పేదరిక నిర్మూలన' పుస్తకావిష్కరణ



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ లో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎకనమిక్స్ లో అధ్యాపకురాలుగా పని చేస్తున్న డా.కె.హారిక రచించిన "పావర్టీ ఎలీవియేషన్ స్ట్రాటజీ త్రు మైక్రో ఫైనాన్స్ " పుస్తకాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బంగ్లాదేశ్ వంటి చిన్న దేశాలలో సూక్ష్మ రుణాల ద్వారా ఎలా అభివృద్ధి సాధించారని విషయాలను ఉత్తరాంధ్రలోని పేదరిక నిర్మలనకు అన్వయిస్తూ చక్కగా రచించిన డా.కె.హారిక ను అభినందించారు.

# 22 విద్యాఫలాలు @ 2020 నుంచి 2022

**సంక్రాంతి పంటల పండుగ. రైతుల పండుగ రోజున మూడేళ్ల క్రితం విశ్వవిద్యాలయానికి ఉపకులపతి బాధ్యతలు స్వీకరించిన ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు చాళుక్య ద్వారంలోంచి ప్రవేశించే ఈ రాజరాజనరేంద్రనగర్ నన్నయ విశ్వవిద్యాలయంలో 22 ఫలాల్ని పండించారు. విశ్వవిద్యాలయ క్షేత్రంలో పండిన పంటల వివరాల్ని నన్నయవాణి మీముందుంచుతోంది. విశ్వ విద్యాలయం జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు తెలుపుతోంది.**

## ISO

9001 - 2015 విశ్వవిద్యాలయంలోని బోధన, సౌకర్యాలు, విభాగాలు, గ్రంథాలయం... ఇలా విద్యాపరమైన అన్ని విషయాలను పరిశీలించి మదింపు చేసినమీదట ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ఈ గుర్తింపును ఇస్తుంది.దీనిని విశ్వవిద్యాలయానికి తీసుకొని రావటానికి చేసినకృషి ఎంతో విశేషమైంది.

## AICTE

**ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్**

ఇంజనీరింగ్ కోర్సులకు, ఎం.బీ.ఏ, ఎం.సీ.ఏ కోర్సులకు ఈ గుర్తింపు చాలా అవసరం, తప్పనిసరి కూడా. చాలాకాలం నుండి ఈ గుర్తింపు గురించి, అనుమతి గురించి విశ్వవిద్యాలయం ప్రయత్నం చేస్తోంది. నేటికి ఈ గుర్తింపు లభించింది. విశ్వవిద్యాలయంలోని కోర్సులతోపాటు, కాకినాడ క్యాంపస్ లోని ఎం.బీ.ఏ,ఎం.సీ.ఏ. కోర్సులకు కూడా ఈ గుర్తింపు లభించింది. దీనివలన ఎన్నో నిధులతో పాటు విద్యాపరమైన స్కీమ్స్, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, అధ్యాపకులకు ప్రయోజనాలు కలుగుతాయి. ఈ గుర్తింపు విశ్వవిద్యాలయానికి ఈ ఏడాది లభించింది.

## 100 వెబినార్స్

కోవిడ్ 19 సమయంలో ప్రపంచ సమాజం స్తంభించింది. విద్యాలయాలు మూతపడ్డాయి. ఈ తరుణంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఆన్లైన్లో మరిన్ని విషయాలు తెలుసుకోవటం కోసం నాలుగు మాసాల లాక్ డౌన్ వ్యవధిలో అన్ని విభాగాల నుండి అన్ని సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపన్యాసకులు, పరిశోధకులతో వందకు పైగా వెబినార్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, వర్క్ షాప్స్, సింపోజియమ్స్ నిర్వహించారు. విద్యాపరమైన స్తబ్దతను ఛేదించి ఇన్ని కార్యక్రమాలను నన్నయ విశ్వవిద్యాలయం మాత్రమే చేయగలగటం ఆదర్శ ప్రాయం.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్

తక్కువ వ్యవధిలో కోవిడ్ సంక్షోభాన్ని ఛేదిస్తూ విద్యార్థులకు, అధ్యాపకులకు గొప్ప ప్రయోజనాన్ని కలిగించటానికి నిర్వహించిన వంద కార్యక్రమాలకు గాను ఈ పురస్కారం, గుర్తింపు విశ్వవిద్యాలయానికి లభించింది.

## ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్

తక్కువ వ్యవధిలో కోవిడ్ సంక్షోభాన్ని ఛేదిస్తూ విద్యార్థులకు, అధ్యాపకులకు గొప్ప ప్రయోజనాన్ని కలిగించటానికి నిర్వహించిన వంద కార్యక్రమాలకు గాను ఈ పురస్కారం, గుర్తింపు విశ్వవిద్యాలయానికి లభించింది.

## నన్నయ అధ్యయన కేంద్రం

గోదావరి జిల్లాల సమాచారాన్ని చిత్రాలని అందిస్తూ విద్యార్థులకు పరిశోధకులకు వీలైన విధంగా అధ్యయన కేంద్రం ఏర్పాటు.

## నన్నయ భారతి

విశ్వవిద్యాలయానికి దాతలు సమర్పించిన సుమారుగా 13,000 విలువైన గ్రంథాలతో విశ్వ విద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో ఒక ప్రత్యేక మైన విభాగంగా 'దాతలు సమర్పించిన గ్రంథనిలయాన్ని' ఏర్పాటు చేయడం. ఇది పరిశోధకులకు ఎంతగానో ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

## ప్రాంగణ పర్యావరణం

జాతీయ రహదారి నుండి చాళుక్య ద్వారం ద్వారా విశ్వవిద్యాలయంలోనికి ప్రవేశిస్తున్నప్పుడు పూల మొక్కలు ఆహ్వానం పలుకుతాయి. పచ్చని పర్యావరణం కోసం విశ్వవిద్యాలయంలోని అన్ని ప్రాంతాల్లో రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటటం, వాటిని పెంచటం దాని కోసం ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు.

## ఇంక్యూబేషన్ సెంటర్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇన్ఫోలోబ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఇంక్యూబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయంలోని 120 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 16 మంది విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కొరకు అపాయింట్మెంట్లను అందజేస్తారు. ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలలో ఇంకుబేషన్స్ సెంటర్ ను అభివృద్ధి చేసిన ఘనత నన్నయ విశ్వవిద్యాలయానికి దక్కింది.



## NAAC B+ గ్రేడ్

NAAC -- జాతీయ మదింపు మరియు గుర్తింపు సంస్థ అక్రిడిటేషన్ అనేది ఒక విద్యావ్యవస్థకు అందించబడే అత్యున్నత గౌరవాలలో ఒకటి. అటువంటి నాక్ గుర్తింపును ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలో తొలిసారిగా లభించింది. నాక్ పీర్ టీమ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి నాక్ బి ప్లస్ గుర్తింపును విశ్వవిద్యాలయానికి అందించింది. తొలి సైకిల్లో విశ్వవిద్యాలయానికి నాక్ బి ప్లస్ గ్రేడ్ సాధన.

## డిప్లొమా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సు

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో పార్ట్ టైమ్ డిప్లొమా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సును ప్రారంభించారు.సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో కళలకు అధిక ప్రాధన్యతను ఇస్తూ విశ్వవిద్యాలయం పలు కార్యక్రమాలను చేపట్టింది. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయం నడుపుతున్న పార్ట్ టైమ్ డిప్లొమా ఇన్ కూచిపూడి డాన్స్ కోర్సు ప్రాంగణ విద్యార్థులు, నగర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది.

## నన్నయవాణి

2020 అక్టోబర్ 2 గాంధీజయంతి రోజున 'నన్నయవాణి' పేరుతో విశ్వవిద్యాలయస్థాయి తొలి తెలుగువారపత్రికను స్థాపించారు. విశ్వవిద్యాలయ విద్యాసమాచారం, ప్రగతి, విద్యార్థుల విజయాలు-సృజన, అధ్యాపకుల విజయాలు, ప్రతిభావాణి, పుస్తక సమీక్ష, సంపాదకీయం, మంచిమాట, ముఖాముఖి,స్ఫూర్తి, మన కళాశాలలు, శీర్షికలతో, సామాజిక రచనలతో ప్రతి సోమవారం ఆన్లైన్లో 4 పుటలతో విడుదలవుతోంది. ప్రత్యేక సంచికలు పచురణ జరుగుతోంది.

## క్రీడారంగ అభివృద్ధి

విశ్వవిద్యాలయంలోని క్రీడారంగం పరమైన అభివృద్ధి కార్యక్రమాలకు 8 కోట్లకు పైబడిన నిధులు మంజూరయ్యాయి. వీటికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం లభించింది. వీటితో స్విమ్మింగ్ పూల్, రన్నింగ్ ట్రాక్,వాల్ బ్యాడ్మింటన్ కోర్టు, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

## వినిమయ

లెక్చర్ క్లబ్. ఒకరి నుండి మరొకరికి పరిశోధనలు, విజ్ఞాన భావ ప్రసారానికి ఇది ప్రధాన వేదిక. ప్రతి నెల రెండవ శుక్రవారం నన్నయ విశ్వవిద్యాలయ ఆచార్యుని ఉపన్యాసం ఉంటుంది. దీని ద్వారా నూతన పరిశోధన అంశాలు, విజ్ఞానపరమైన ప్రసారానికి వినిమయ వేదికైంది.

## జె - స్టోర్

ఒక పరిశోధనా పత్రాన్ని రాయటానికి, దానికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన పరిశోధనలు తెలుసుకోవటానికి, సూచనలు గ్రహించడానికి జె.స్టోర్ ఏర్పాటు చేశారు.పరిశోధన ఏమి చేయగలుగుతామో, ఏవిధంగా చేయవచ్చునో... లాంటి విశేషాలన్నీ ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాలలో సమాచారం కోసం జె - స్టోర్ ఎంతగానో ఉపయోగం.

## జె - గేట్

సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగాల అన్ని సబ్జెక్టులలో విశ్వవిద్యాలయ మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు సభ్యత్వం పొందవచ్చు. జె గేట్ ప్రవేశానికి సంబంధించిన అనుమతిని విశ్వవిద్యాలయం ఇస్తుంది. దీని ద్వారా రచనలు, పరిశోధనలు, సబ్జెక్ట్ విశేషాలను పరిశీలించడానికి, ప్రచురించటానికి వీలవుతుంది.

## సైకలాజికల్ కౌన్సిలింగ్ సెంటర్

విద్యార్థులలో పరీక్షల భయాన్ని లేదా మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి,వ్యాధుల పట్ల అవగాహన, మానసిక ప్రశాంతత వంటి విషయాలలో కౌన్సిలింగ్. పరీక్షలు నిర్వహించడానికి సంబంధించి సౌకర్యాలతో కూడిన సైకాలజీ ల్యాబ్. విశ్వవిద్యాలయ, అనుబంధ కళాశాలల విద్యార్థులకు, అధ్యాపకులకు, అలాగే సమాజానికి ఈ సెంటర్ తమ సేవలను విస్తరించింది. ప్రతిరోజు ఉదయం 10 గం.నుండి సాయంత్రం 5 గం.వరకు పనిచేస్తుంది. ముందుగా అపాయింట్మెంట్ తీసుకొని యూనివర్సిటీ హెల్త్ సెంటర్లో ఉన్న సైకాలజీ కౌన్సిలింగ్ సెంటర్ ని ఉపయోగించుకోవచ్చు.

## నన్నయ విజ్ఞాన భారతి

'నన్నయ విజ్ఞానభారతి' సైన్స్ జర్నల్ ప్రారంభించారు. నన్నయ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధన పత్రాలను, వ్యాసాలను ప్రచురించడం. జాతీయస్థాయి ప్రమాణాలతో విశ్వ విద్యాలయస్థాయి సంచిక ప్రచురణ కోసం విజ్ఞానభారతి ఏర్పాటు చేశారు.

## వినూత్న

ఓపెన్ ఎయిర్ క్లాస్ రూమ్. రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ విధానంలో కోవిడ్ లాంటి సమయంలో లేదా చెట్లకింద కూర్చుని ప్రకృతిలో తరగతి బోధన, అధ్యయనాలకు వీలుగా 'స్పృహ - సైకాలజీ' అలుమ్ని సహకారంతో ఈ "వినూత్న" ప్రకృతి తరగతిని ఏర్పాటు చేశారు.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in